తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
24 మార్చి 2025
పేజీలు : 08

## తాగునీరు కోసం

# కాలనీవాసుల ఇబ్బందులు

- ప్రజల్ని పట్టించుకోని అధికారులు



**కడెం, మార్చి 23(జనం సాక్షి) :** ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వేసవి కాలంలో ప్రజలకి తాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని పలు అధికారులకు,పంచాయతీ సెక్రటరీలకు సూచిస్తుంటే, కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో అందుకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ సిబ్బంది నడుచుకుంటున్నారు. విషయంలోకి వెళితే లింగాపూర్ గ్రామంలోని ఇందిరానగర్ కాలనీలో చేతి పంపు సరిగా పనిచేయక సుమారుగా నెల రోజులు గడుస్తున్న, పంచాయతీ సిబ్బంది చేతి పంపును బాగు చేయించకపోవడంతో సుమారుగా 30 కి పైన కుటుంబాలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.కాలనీ వాసులు ఎన్ని సార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా, పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు అంటున్నారు. చేతి పంపు మిగతా 2లో..

## పేద ప్రజల సంక్షేమానికి

# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల విమర్శలను తిప్పికొట్టాలి
- ఇన్నేళ్లు గుర్తుకురాని దేవాదుల పంపు హౌస్ ఈ రోజు గుర్తుకు వచ్చిందా
- ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే ఏకైక ఎజెండా



వార్త మెయిన్ 3లో

# పన్ను వసూళ్ల తీరును పరిశీలించిన కమిషనర్

- ఆకస్మికంగా తనిఖీల ద్వారా పన్ను వసూళ్ల పరిశీలన



**వరంగల్ ఎంజీఎం, మార్చి 23 (జనంసాక్షి):** పన్నుల చెల్లింపుల తీరును ఆదివారం కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పన్నులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు.పన్నుల చెల్లింపునకు ఈ నెల చివరి తేదీ గడువు ఉన్న నేపథ్యం లో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలన్న సి డి ఎం ఏ ఆదేశాల మేరకు నగరం లోని మండి బజార్ వరంగల్ చౌరస్తా స్టేషన్ రోడ్ హంటర్ రోడ్ ఖాజీపేట ప్రాంతాల్లో పన్ను వసూళ్ల తీరును కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి కాజీపేట సర్కిల్ పరిధిలో 6 కాశీబుగ్గ సర్కిల్ పరిధిలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్ల తీరును పర్యవేక్షించడం జరుగుతుందని ప్రాపర్టీలు చెల్లించని బడా బకాయి దారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందించడం జరిగిందని పన్నులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని చాలా కాలం నుండి పన్నులు చెల్లించని గృహ యాజమాన్యాలకు నోటీసులు అందజేయడం జరిగిందని అయినను పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు అందజేసి ఆస్తులు జప్తు చేస్తామని కావున ప్రజలు బల్దియాకు సహకరించి నిర్దిష్ట గడువులోగా పన్నులు చెల్లించాలని కమిషనర్ నగర ప్రజలను కోరారు.ఈ క్రమం లో కమర్షియల్ దుకాణ యాజమాన్యాల నుండి రూ. 1 లక్ష 57 వేలు వసూళ్లు జరిపినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎంహెచ్ఓ డా. రాజేష్ పన్నుల అధికారి రామకృష్ణ శానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను ఆర్ ఐ లు లింగమూర్తి సోహైల్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వ లొంగుబాటు విధానాలను వ్యతిరేకించండి

- అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు గంగుల దయాకర్

**వరంగల్ ఎంజీఎం, మార్చి 23(జనంసాక్షి):** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన భారత స్వతంత్ర జాతీయ ఉద్యమ నాయకులు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94 వ వర్ధంతి సభ ఖిలా వరంగల్ పడమరకోట సెంటర్ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఈరోజు జరిగింది.ముందుగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ముగ్గురు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు గంగుల దయాకర్లు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుహంకార విధానాలకు మోడీ ప్రభుత్వం లొంగిపోయిమద్దతు తెలుపుతున్నదని అన్నారు . భారత స్వతంత్ర ఉద్యమ కాలంలో నాటి జాతీయ కాంగ్రెస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు ఎలా లొంగిపోయిందో నేడు అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం కూడా అలాగే లొంగిపోయింది.ట్రంప్ అధికారంలోకి రావడంతోటే అక్కడ ఉన్న భారతీయ యువతి యువకులను అక్రమ చొరబాటు దారులంటూ సంకెళ్లు వేసి ఇండియాకు పంపిస్తే మోడీ ప్రభుత్వం నోరు మెదపలేదని వారు అన్నారు మన దేశంపై వాణిజ్య సుంకాలు వేస్తే జీ హుజూర్ అంటూ అమెరికా ముందు మోకరిల్లిందని వారు విమర్శించారు .ప్రపంచ దేశాలపై అమెరికా సామ్రాజ్యవాదులు చేస్తున్న దాడులకు వంత పాడుతున్నదని అన్నారు.అమెరికాలో ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడంతోటే సంక్షోభంలో ఉన్న తమ దేశ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించుకునేందుకు వివిధ దేశాలపై సుంఖాలు వేస్తున్నదని వారు ఆరోపించారు రష్యా దురాక్రమనకు వ్యతిరేకంగా నిలబడుతున్న ఉక్రెయిన్ దేశాన్ని బెదిరించి లొంగుబాటు చేసుకొని అక్కడి సంపదను దోచుకునేందుకు అని వారు మిగతా 2లో..

# ఉపాధ్యాయుల సమస్యలన్నీటిని పరిష్కరిస్తా

- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి
- మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి




వార్త మెయిన్ 3లో

# ఎరుకుల జాతికి అన్యాయం జరిగితే ఘర్షనే

- ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి



**భూపాలపల్లి, మార్చి 23 (జనంసాక్షి):** ఎరుకల జాతికి అన్యాయం జరిగితే ఎంతటి పోరాటాలకైన వెనుకాడేది లేదని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల స్వామి అన్నారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన విదంగా ఎరుకుల కులస్తులకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా అని ఇప్పటివరకు చేయకపోవడం మా జాతిని అవమాన పరిచినట్లేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి వెంటనే ఎస్టీ వర్గీకరణ అమలు చేసి మా ఎరుకల జాతికి న్యాయం జరిగే విదంగా ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.ఐదు వందల కోట్ల బడ్జెట్ విడుదల చేసి కార్పొరేషన్కు చైర్మన్‌గా తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతడి కుమార్‌ని నియమించాలి అని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రతి నియోజకవర్గంలో ఎరుకుల జాతికి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల సంఘం భూపాలపల్లి జిల్లా కమిటీ తరుపున విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయ లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎరుకుల జాతి కులస్తుల మంత భారీ ఎత్తున్న రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఏఐటీయుసి

- భారీగా హాజరైన కార్మికులు, ప్రజలు
- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏఐటీయూసీ నాయకులు రామ్ చందర్, సుధాకర్ రెడ్డి, సతీష్



**భూపాలపల్లి, మార్చి 23 (జనంసాక్షి):** కార్మికుల సంక్షేమంతో పాటు వారి ఆరోగ్య రక్షణ ఏఐటీయూసీ ధ్యేయంగా పనిచేస్తూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాత రాజు సతీష్‌లు అన్నారు. కార్మికుల ఆరోగ్యమే ధ్యేయంగా మెడి కవర్ హాస్పిటల్ వారిచే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం స్థానిక కొమురయ్య భవన్లో నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజపల్లి సుధాకర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హార్ట్, కిడ్నీ,ఈసీజీ,టు డి ఏకో, బీపీ షుగర్ ఖరీదైన టెస్టులు నిర్వహించారు. డాక్టర్ షఫీ పాళగిరి కార్డియాలజిస్ట్, డాక్టర్ శ్రవణ్ కుమార్ జోగు నెఫ్రాలజిస్ట్‌లు అన్నిపరిక్షలు నిర్వహించి అవసరమైన మందులు రాశారు. సుమారు 500 మందికి మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం అందరికీ ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంతో పాటు వారి ఆరోగ్యమే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్ వారిచే ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివిధ పనుల్లో పడి ఉరుకుల పరుగుల జీవితాలతో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని, వారి యొక్క ఆరోగ్య రక్షణ ధ్యేయంగా ఏఐటీయూసీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్, మెడి కవర్ టు డి ఎకో ప్రకాష్, పి ఆర్ ఓ రాజు, జూనియర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే

# ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**పర్వతగిరి మార్చి, 23 : (జనంసాక్షి) :** పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్. బూర్గుమళ్ళ గ్రామంలో గ్రామ ముఖ్య నాయకులు తో కలిసి చెక్కులు పంపిణీ చేశారు అనంతరం దౌలత్ నగర్ గ్రామ శివారు భూ టుక్య తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త అజ్మీర అరుణకు సీఎం సహాయనిధి చెక్కు అందించారు. దౌలత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు గత కొన్ని రోజులుగా కాలు గాయమై చికిత్స పొందిన దొనికి కొమురయ్యను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్. అనంతరం శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు, ప్రజలకు, పేద వర్గాలకు, అనేక రకాలుగా సంక్షేమ ఫలాలు అందించే ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగానే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ ఎండి సర్వర్, బిసి సెల్ నాయకులు బందెల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు ఐలయ్య, కుమార్ స్వామి, సొసైటీ డైరెక్టర్ యాఖ్య నాయక్,బొబ్బల మోహన్ రెడ్డి,శేషగిరి, స్వామి అయ్యగారు, కుమారస్వామి పూర్ణచందర్, కర్ణాకర్ రెడ్డి, ముంజ సాయిరాం, వంగ సాయికృష్ణ, పోకల శంకర్, టూక్యతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బురుగుమడ్ల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, దౌలత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లన్న గండి ద్వారా సాగునీరు విడుదల చేయాలి

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 23 (జనంసాక్షి) :** మల్లన్న గండి రిజర్వాయర్ నుండి నీళ్లు రాక బోర్లు, బావులు ఎండిపోయే పరిస్థితి ఏర్పడి సాగు నీటికి, త్రాగు నీటికి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఎదురైతుంద ని, ప్రభుత్వం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మల్లన్న గండి రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదలచేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామం లో బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య ప్రత్యేక చొరవ చూపి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాల్నె శ్రీనివాస్ గౌడ్, వేల్పుల సంపత్ యాదవ్, సాదం వేణు, కన్నెబో యినా రవి,అనగోని సంతోష్,చిర్ర వెంకటేశ్వర్లు, బండి రమేష్, సాంబరాజు, కార్తీక్, రామస్వామి, మహేష్, నితీష్ పాల్గొన్నారు.

# రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడుగా సన్నిల రవి
- ప్రధాన కార్యదర్శి బోడ బాలరాజు







**భీమదేవరపల్లి,మార్చి 23(జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం ములకనూలో ఆదివారం రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఉట్కుకురి రాములు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వేంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా సిఫారసులును అమలు చేసి రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఉన్న రైతులకు వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతంగం తీవ్ర కరువు దిశలో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో రుణ మాఫీ రైతుకు భరోసా వెంటనే విడుదల చేసి రైతులను అదుకోవవాలని ప్రభుత్వాని కోరారు. ఈ భాగంగా,రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల నూతన కమిటీ అధ్యక్షుడు సన్నిధిని రవి,మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలరాజు, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి కుమారస్వామిని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంచు కుమారస్వామి,చిట్యాల లక్ష్మిరెడ్డి, పూలు తిరుపతి రెడ్డి,కొవ్వంపల్లి కిషన్,ఆసరా కుమారస్వామి,పిట్టల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# దేవరాంపల్లిలో ఇల్లు దగ్ధం

- 8 లక్షల మేరకు ఆస్తి నష్టం
- కుటుంబాన్ని ఆదుకోవాలి గ్రామస్తుల వినతి



**కాటారం, మార్చి 23 (జనంసాక్షి) :** కాటారం మండలంలోని రేగులగూడెం (దేవరాం పల్లి)లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కాలిపోయింది. గ్రామంలోని నేతకాని వాడకి చెందిన జిముడ దుర్గమ్మ ఇల్లు ఆదివారం తెల్లవారుజామున ప్రమాదమశాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. ఇల్లుతో సహా ఇంట్లో వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలు కాలిపోవడంతో సుమారు 8 లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితురాలు ద్వారా తెలిసింది. తెలంగాణ రాష్ట్ర ఐ టీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వ్యక్తిగత సహాయకులు ప్రవీణ్ కాలిపోయిన ఇల్లును సందర్శించారు. బాధితురాలికి సరకులు అందజేసి ఆర్థిక సాయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, మండల రెవెన్యూ అధికారి , ట్రాన్స్ కో, ఫైర్, అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐయిలినేని నవీన్ రావ్, ఓన్న వంశవర్ధన్, గంధం బాలరాజు, గంధం భీమయ్య, నూకల సారయ్య, పాగే సురేష్, పాగే సమ్మయ్య, కుమ్మరి నగేష్, జాడి రామయ్య పాల్గొన్నారు.

# వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

- బిప్రారంభిచిన సీఐ ఎం అబ్బయ్య



**బచ్చన్నపేట, మార్చి 23 (జనంసాక్షి):** వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రం బస్టాండ్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చడానికి సీఐ అబ్బయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యలను తీరుస్తూ మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్న వాస్విక్ చైర్మన్ వైస్ చైర్మన్‌లను ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల రమేష్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, మహేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు



**నర్సంపేట, మార్చి 23 (జనంసాక్షి) :** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జాబ్ మేళా చేపట్టనున్నట్లు పీ.ఓ తెలిపారు. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ. పి.జి.ఐటిఐ, డిప్లొమా, బి. ఫార్మసి, ఎం. పార్మసి, డి. ఫార్మసి, ANM, GNM. యంబిఏ. యంసిఏ మరియు బి టెక్ చదివి ఉన్నవాళ్లు అర్హులుగా తెలిపారు. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా విద్యార్హత జిరాక్స్ ప్రతులతో తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జరుగు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజరు కావలసినదిగా చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# ముదిరాజులను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలి

◆ తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి ◆ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 23 (జనంసాక్షి) :** అభయహస్తంలో పేర్కొన్న జీవో నెంబర్ 15, తేదీ 19 ఫిబ్రవరి 2009 ప్రకారం ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏలోకి మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర బీసీ కమిషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందునపై హామీని అమలు చేయ దానికి ప్రభుత్వం సహకరించాలని ముదిరాజ్ మహాస భ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ కోరారు. ముదిరాజుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనికోరుతూ మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య మాట్లా డుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీన అధిక జనాభా గల కులమైన ముదిరాజులం సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వం చేసిన సమగ్ర కులగనలలో ముదిరాజులే ఎక్కువ ఉన్నారని తేలడం జరిగిందన్నారు. 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో లో మీరు ఇచ్చిన హామీల ప్రకారం ముదిరాజుల సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటుచేస్తూ ప్రకటిం చినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ సొసైటీ కి సంవత్సరానికి1000కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల హక్కులకు సంబంధించి మత్స్యకార సామాజిక వర్గాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాల ని, మత్స్య సంపద అభివృద్ధి అమలుకై 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్‌కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలి నియమించాలని కోరారు. మత్స్య పారిశ్రామి క సహకార సంఘాల ఎన్నికల కమిటీలు సంపూర్ణంగా పూర్తి చేయాలని, హైదరాబాద్ కోక పేటలో చేపట్టిన నిర్మాణానికి ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేయించాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100 శాతం మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలని, దానికి సమానమైన నగదును సొసైటీలకు అందజేయాలని రాజకీయరంగంలో ముదిరాజు ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు,రాజ్యసభలో ఒక స్థానం,10శాతం కార్పోరేషన్లలో ముదిరాజులను చైర్మన్లుగా నియమించాలని కోరారు. పై సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి, సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జనగామ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా కార్యదర్శి కట్ల సదానందం, స్టేషన్ ఘన్పూర్ మత్స్య సొసైటీ చైర్మన్ నీల సోమన్న, ముది రాజ్ మహాసభ నాయకులు గొడుగు శ్రీనివాస్, లింగన బోయిన శ్రీనివాస్,పెసరు సారయ్య, నారబోయిన గోపాల్, నీల రాజు, నీల పర్శరాములు, నీల సాంబ రాజు, పొన్నం నాగరాజు, రఘు, రాజు, పాల్గొన్నారు.

# మానవజాతి విముక్తి అయ్యే సామాజిక వ్యవస్థను నెలకొల్పాలి

◆ ఘనంగా భగత్ సింగ్ 94 వర్ధంతి ◆ సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు



**భూపాలపల్లి, మార్చి 23 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సయ్యద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి శ్రామిక భవన్లో ఘనంగా నిర్వహించగా చిత్రపటానికి వెలిశెట్టి రాజయ్య పూలమాల వేశారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బంధు సాయిలు మాట్లాడుతూ, భారతీయుల హృదయాలను ఉత్తేజపరచిన విప్లవకారుడు భగత్ సింగ్. 1931 మార్చి 23 నాడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌కు బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసింది. నిరంతర అధ్యయనశీలురైన ఆ విప్లవకారుల భావాలు, వారి స్వీయ రచనలు, జైలు డైరీలు, సందేశాలు, వారి సమకాలీకులు వారి గురించి రాసిన స్మృతులు చదివితే మాత్రం సామ్రాజ్య వాద వలస పాలన అంతం కావడంతోనే వారి లక్ష్యం పూర్తికాలేదని విదితం చేస్తున్నాయి. భగత్ సింగ్ మాటల్లోనే చెప్పాలంటే. "ఈ పోరాటాలు మాతోనే ప్రారంభం కాలేదు. మాతోనే అంతం కావు. ఒక వ్యక్తిని వేరొక వ్యక్తి,ఒక జాతిని వేరొక జాతి దోచుకో వడానికి వీలులేని న్యాయసమ్మతమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ నిర్మించబడేవ రకూ కొనసాగుతాయి. అంతేకాదు, సామ్రా జ్యవాద యుద్ధాల పీడనుండి మానవజాతి వి ముక్తి అయ్యే సామాజిక వ్యవస్థను నెలకొల్ప డమే మా అంతిమ లక్ష్యం" అని విస్పష్టంగా తన రాజకీయ లక్ష్యాన్ని ప్రకటించాడు. భగత్ సింగ్ ఒక వీరుడిగా, ధైర్య సాహసాలకు, సమరశీలతకు మారుపేరుగా అందరికీ తెలుసు. అంతేకాదు అతనో గొప్ప నిరంతర అధ్యయనశీలి. గొప్ప ఆలోచనాపరుడు. పరిపక్వమైన సిద్ధాంత భావజాలం కలిగిన మేధోశక్తి సంపన్నుడు. మరణించడానికి ముందు భగత్ సింగ్ సామ్రాజ్యవాద ప్రభుత్వానికి రాసిన లేఖలో కొన్ని వాక్యాలు "త్వరలోనే అంతిమ పోరాటానికి సూచకంగా దుందుభులు మోగనున్నాయి. దాని ఫలితం నిర్ణయాత్మకంగా ఉండబోతోంది. సామ్రాజ్యవాదమూ, పెట్టుబడిదారీ వ్యవస్థ తమ అంతిమ క్షణాలను లెక్కబెడుతున్నాయి. మేము వాటికి వ్యతిరేకంగా యుద్ధంలో పాల్గొన్నందుకు మేమెంతో గర్విస్తున్నాం కూడా". విప్లవ కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్ భగత్ సింగ్ ప్రభృతులు మరణించిన తరుణంలో వారి వీర మరణాన్ని ఇలా వర్ణించాడు. "జిస్ తేజోసే కోయీ ముక్తాల్ మే గయా, వో షాన్ సలామర్ రహెతే హై. యే జూ' అనీ హై. ఇస్ జానకి కోయీ బాత్ నహీ(ప్రాణానిదేముంది -వస్తుంది,పోతుంది. మృత్యు ముఖంలో ఎంత హుందాగా వ్యవహరించారన్నదే ఎవరైనా గుర్తుంచుకుంటారు.) ఈకార్యక్రమంలో గడప శేఖర్, రవికుమార్, రాజయ్య, సరిత, గీత, శారద, ప్రభాకర్,నిర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్ళికి ప్రజా ప్రభుత్వం అండ

◆ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) పేదింటి పెళ్ళికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో కళ్యాణమస్తు, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, మరిన్ని పథకాలు ప్రవేశ పెట్టనుందని అన్నారు. పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఏకష్టం రాకూడదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్థిక సాయం అందించి ఆదుకుంటుందని అన్నారు. ప్రతి ఇంటి ఆడపడుచు తమ సొంత ఆడపడుచుగా భావిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని అన్నారు. నెన్నెల మండలంలో 50 మందికి మంజూరైన కల్యాణమస్తు, షాదీ ముబారక్ 50,05800/- విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 11 మంది లబ్ధిదారులకు మంజూరైన 4,70,000/- విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ప్రకాష్, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్, నాయకులు తోట శ్రీనివాస్, మల్లగౌడ్, గోలేటి సంధ్యా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియాం నయనం ప్రధానం



**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :** సర్వేంద్రియాం నయనం ప్రధానం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. విద్యార్థుల అవసరాల్ని గుర్తించి ఆదుకుంటుందని అన్నారు. విద్యార్థుల్లో ద్రుష్టి లోపం రాకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసిందని వివరించారు. కంటి అద్దాల పంపిణీ వల్ల విద్యార్థులు ఎలాంటి ఆటంకం లేకుండా చదువుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రిన్సిపాల్, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై వర్క్ షాప్



**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ ఆధ్వర్యంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ హాజరై వర్క్ షాప్ వివరాలను తెలిపారు. ఈసందర్భంగా కోడి రమేష్ మాట్లాడుతూ జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల దేశంపై ఆర్థిక భారం తగ్గుతుందని, అనేక రకాల వ్యవస్థల సమయం మిగిలిలపోతుందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నిక ఒకేసారి ఉండడం వల్ల ఓటు వేసే ఓటరుకు సమయం వృధా కాదని వివరించారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నెన్నెల మండల మాజీ అధ్యక్షుడు శైలందర్ సింగ్, మంచిర్యాల జిల్లా మెంబర్ కోట వంశీ, బూత్ అధ్యక్షుడు కామెర మొగిలి, మెండ కిష్టయ్య, కాల్వ రాజన్న, దుర్గం శంకర్, లింగంపల్లి మహేష్, కోట సమ్మయ్య, నెన్నెల మండల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్పాహారం పంపిణీ



**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిరుపేదలకు, కూలీలకు, ప్రయాణికులకు, చిరు వ్యాపారులకు అల్పాహారం పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అల్పాహారం పంపిణీ మాత్రమే కాకుండా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు వివరించారు. ఈకార్యక్రమం ద్వారా సుమారు 300 మందికి పైగా అల్పాహారం పంపిణీ చేసినట్లు తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈకార్యక్రమంలో రత్నం రాజన్న, గెల్లి జయరాం, ముత్తే వెంకటరాజం, గంట శ్రీనివాస్, కందుల సత్తయ్య, డోలి సుకుమార్, తిప్ప శ్రీనివాస్, పిప్పాల లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, కీర్తి మల్లేష్, సారయ్య, నంబయ్య చౌదరి, కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో రద్దీగా మారిన హేమాచలక్షేత్రం



**మంగపేట మార్చి23 (జనంసాక్షి) :** రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన స్వయంభువు క్షేత్రము మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం కావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో రద్దీగా మారింది. భక్తులు వరంగల్, ఖమ్మం, హైద్రాబాద్, విజయవాడ వంటి వివిధ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి చింతామణి జలపాతం వద్ద పుణ్యాస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు స్వామివారిని అలాగే ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి, దైత అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు స్వామివారి ఆలయ విశిష్టత, చరిత్రను తెలిపి స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ ఆలయ సిబ్బంది సీతరాములు, లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, పుల్లయ్య, మహేష్ , నాగార్జున్ లు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి
- మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ డాక్టర్ బిక్షపతి
- ఓం సార్ ఆసుపత్రిలో 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**పాలకుర్తి, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఓం సార్ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ కె. అపర్ణ ఆధ్వర్యంలో 250 మందికి 10 నుండి 12 వేల విలువచేసే ఫైబ్రో స్కాన్, బిఎండి, థైరాడ్ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నన్ డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ 250 మందిలో 100 మందికి కాలేయం సంబంధించి ఫైబ్రో స్కాన్, వంద మందికి బిఎండి, 50 మందికి థైరాడ్ వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కాలేయం సంబంధించిన వైద్య పరీక్షల్లో పదిమంది మాత్రమే ఎలాంటి కొవ్వు శాతం లేకుండా ఉన్నారని, మిగతా 90 మంది లివర్ లో కొవ్వు శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. బిఎండి వైద్య పరీక్షల్లో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని 70 మందికి కాల్షియం లోపం తక్కువగా ఉందని తెలిపారు. కొవ్వు శాతాన్ని తగ్గించేందుకు ఊబకాయం (బరువును) తగ్గించాలని, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మాంసాహారం, మద్యానికి దూరంగా ఉండాలని, సమతుల్య ఆహారం ఆకుకూరలు పాలు పండ్లు చేపలు వాడాలని సూచించారు. కాల్షియం లోపం ఉన్న వ్యాధిగ్రస్తులు ఉదయం సూర్య రష్మీ సమయంలో గంటసేపు (వాకింగ్) నడవాలని సూచించారు. కాల్షియం లోపం ఉన్నవారు మాంసాహారం, మద్యాన్ని తీసుకోరాదని ఆకుకూరలు పాలు పెరుగు నెయ్యి లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు



మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఓం సార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిరంతరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంత ప్రజలు కార్పొరేట్ స్థాయిలో నిర్వహించే ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను కొవ్వు శాతం రహిత పదార్థాల నుండి కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారిణి కె అపర్ణ, ట్రాన్స్కో ఏఈ ఆవిరినేని రణధీర్ రావులను ఘనంగా సన్మానించారు. ఓం సార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షలకు భారీగా స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఎస్సై మేకల లింగారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, నాయకులు ల్యాబ్ టెక్నీషియన్‌లు తరుణ్, సాయి, సూర్య లతోపాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం





**ఏటూరునాగారం, మార్చి 23(జనంసాక్షి) :**భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశ కార్యాశాలను మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీని ద్వారా కేసారి ఎన్నికలు జరిగితే ఆదేశం ఆర్థికంగా అభివృద్ధి పరంగా ప్రజాధనం వృధా జరగదని పరిపాలన సైతం వేగంగా జరుగుతుందని ప్రభుత్వ అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు సైతం ఇలాంటి డబ్బు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకుంటారని దీనివల్ల సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుంటారని మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికను స్వాగతించి మండల స్థాయిలో బూతు స్థాయిలో విస్తృత ప్రచారం చేసి పార్టీలకు అతీతంగా యువకులను మేధావులను బాగా సామ్యం చేసుకొని వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఇది ఒక మంచి కార్యక్రమం అని ప్రజలందరికీ వివరించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ జినుకుల కృష్ణకర్, మండల ఇంచార్జ్ భర్త పురం నరేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత, జిల్లా గిరిజన మోర్చా గండ పెల్లి సత్యం, అధ్యక్షులు ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సత్యనారాయణ, మండల కన్వీనర్ కందడి ఎలేందర్ రెడ్డి, కో కన్వీనర్ కర్ణ సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్, సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య, మండల యువమోర్చ మండల అధ్యక్షులు రాకేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సమ్మన్న, కార్యదర్శి నరాల రవి, మండల గౌరవ సలహాదారులు బొల్లె శ్రీను, అటిక నాగేశ్వరరావు, కన్నాయిగూడెం సత్యం, లొట్టపిట్ట అజిత్, బోడరాజు, జనగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :** పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలో పర్యటించారు. వేమనపల్లి మండలానికి మంజూరైన కళ్యాణమస్తు, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. చామన పల్లి నుంచి కుశ్నపల్లి మధ్యలో 1.93 లక్షలతో మంజూరైన హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదరిస్తుందని అన్నారు. ముఖ్యంగా దేశానికైనా, రాష్ట్రానికైనా పల్లెలే పట్టుగొమ్మలు అని, పల్లెల అభివృద్ధి పెద్దమొత్తంలో నిధులు విడుదల చేస్తుందని అన్నారు. నా హయాంలో బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రూపుదిద్దుతానని అన్నారు. ప్రజల ఆశీస్సులు ఉండాలని అన్నారు. గత పదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధి ఈపదిహేను నెలల పాలనలో చేసి చూపించానని అన్నారు. చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు సామజిక మధ్యమాలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని నమ్మవద్దని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధిని గమనించాలని అన్నా రు. ఈకార్యక్రమంలో వేమనపల్లి



మాజీ జడ్పీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి

**చిట్యాల, మార్చి 23 (జనంసాక్షి) :**జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మీపూర్ తండ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన భూక్య నరసింహ(55) గత నాలుగు సంవత్సరాల నుండి టీబీ రోగంతో బాధపడుతుండేవాడు .మృతునికి 30 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి పిల్లలు లేరు.ఈ క్రమంలో గత శనివారం మృతుడి భార్య కూలి పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన సమయంలో మృతుడు దిగాలుగా కూర్చుని ఉండగా, ఏమి జరిగిందని భార్య ఆడగగా, నాకు రెండు రోజుల నుండి ఒంట్లో బాగోలేదని నేను బ్రతికి ఎవరికి ఉపయోగం .నాకు పిల్లలు లేరు,



ఎవరు లేరని అన్నారు .ఇద్దరం కలిసి రేపు ఆసుపత్రికి వెళ్దామని నిర్ణయించుకున్నారు. శనివారం రాత్రి తిని పడుకున్న తర్వాత మృతుడి భార్య విమల ఉదయం చూడగా తన భర్త ఇంట్లో లేడని ఎక్కడికి వెళ్ళాడు చూద్దాం అని, బయటకు వచ్చి చూసేసరికి ఇంటి ముందున్న వేప చెట్టుకు తన చీరతో ఉరేసుకుని మృతి చెందారు. మృతుని భార్య విమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం

**ఏటూరునాగారం, మార్చి 23(జనంసాక్షి) :** తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ములుగు, ఎటునాగారం మా కళాశాల విద్యార్థులు రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించినటువంటి "వన్



నేషన్ వన్ ఎలక్షన్" అనే యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చీఫ్ గెస్ట్ ఆఫ్ ప్రొఫెసర్ టి ప్రతాప్ రెడ్డి, గెస్ట్ ఆఫ్ హానర్ ప్రొఫెసర్ వి రామచంద్రం రిజిస్టర్, ప్రొఫెసర్ టీ మనోహర్ ప్రెసిడెంట్ ఆఫ్ ఈవెంట్, ప్రొఫెసర్ ఇస్తరి డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, డిడి ఓ శ్రీనివాస్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ మమత, డాక్టర్ టి రాధిక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, నేషనల్ అవార్డ్స్ పరశురాం, శ్రీధర్ ప్రొఫెసర్ హరిప్రసాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స, ప్రిన్సిపల్ డాక్టర్ డి శ్రీవాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక, కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ రాధిక, మంజుల, శ్రావణి, కళాశాల నుండి 21 స్టూడెంట్స్ పాల్గొన్నారు. వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**పాలకుర్తి, మార్చి 23 (జనంసాక్షి) :**మండలంలోని బొమ్మెర గ్రామంలోని వడ్డెర కాలనీలో మానుపాటి ఆగయ్య ఇంటి ముందు పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తుల ను తన సిబ్బందితో కలిసి పట్టుకున్న ఎస్సై లింగారెడ్డి తెలిపారు. ఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. బమ్మెర గ్రామానికి చెందిన ఓర్సు ప్రవీణ్, వరికుప్పల శ్రీకాంత్. ఓర్సు రాజు, ఓర్సు సాగర్. గుటుపర్తి ఐలయ్య లను పేకాట ఆడుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుండి రూ 3200 నగదు. నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లింగారెడ్డి తెలిపారు. ఇట్టి దాడుల్లో పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్. రమేష్. సురేష్, మారయ్య పాల్గొన్నారు.

# కేటీఆర్ సభకు గులాబీ శ్రేణులు

**భీమదేవరపల్లి,మార్చి 23(జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ సభకు భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల బీఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పలు వాహనాల్లో తరలివెళ్లారు.బీఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్, మారిశెట్టి కుమారస్వామి, శనిగరపు సదానందం, ఎల్తూరి ప్రభాకర్, అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, రాజిరెడ్డి,రచ్చ సంపత్, అంబాల చక్రపాణి, జనగాని సమ్మయ్య,కొమ్ముల రవీందర్,గడిపే వీరస్వామి,తాళ్లపల్లి రాజయ్య,కండే చిరంజీవి, సత్యవతి,తదితరులు తరలి వెళ్లారు.



# బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ

**పర్వతగిరి, 23 మార్చి, (జనంసాక్షి):**మండల కేంద్రానికి చెందిన మాడుగుల యాకాంతం, దోనికేనా ఐలమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం యాకాంతం, దోనికెన ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింత పట్ల సోమేశ్వర్ రావు మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, కరిమిళ్ల దుర్గారావు,బోట్ల భాస్కర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల భాస్కర్ మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, నాయకులు ,యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

